ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 247 | పేజీలు: 4 | వెల: రూ.3/- | బుధవారం 17 డిసెంబర్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

### విలీనం తర్వాత.... దేశంలోనే అతిపెద్ద

# మున్సిపల్ కార్పొరేషన్‌గా జీహెచ్ఎంసీ

**2,050 చదరపు కిలోమీటర్లకు పెరగనున్న విస్తీర్ణం**

**1.12 కోట్ల నుంచి 1.34 కోట్లకు పెరగనున్న జనాభా**

**రెట్టింపు కానున్న కార్పొరేషన్ వార్డుల సంఖ్య**




**హైదరాబాద్, డిసెంబర్ 16 (ప్రభాత ఉదయం)**

నగర శివారులోని 27 మున్సిపాలిటీలను విలీనం చేయడం ద్వారా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) విస్తీర్ణం, జనాభా పరంగా దేశంలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్‌గా అవతరించనుంది. జీహెచ్ఎంసీ సరిహద్దులు ప్రస్తుతం ఉన్న 650 చదరపు కిలోమీటర్ల నుంచి 2,050 చదరపు కిలోమీటర్లకు విస్తరిస్తాయి. జనాభా 1.12 కోట్ల నుంచి 1.34 కోట్లకు పెరిగే అవకాశముంది. మున్సిపల్ వార్డుల సంఖ్య రెట్టింపై 300కు చేరుకుంటుంది.

పంచాయతీలు, మున్సిపాలిటీలు, చిన్న కార్పొరేషన్లు సహా 27 మున్సిపాలిటీలు విలీనం కావడం వలన జీహెచ్ఎంసీ తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్‌గా మారుతుందని కమిషనర్ ఆర్వీ కర్ణన్ మంగళవారం జీహెచ్ఎంసీ ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో తెలిపారు.

వార్డుల పునర్విభజన కోసం గత వారం జారీ చేసిన ప్రాథమిక నోటిఫికేషన్‌పై చర్చించడానికి ఈరోజు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు ఈ సమావేశంలో పాల్గొని తమ సూచనలను, అభ్యంతరాలను లేవనెత్తారు.

సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యయనం ఆధారంగా వార్డుల డీలిమిటేషన్‌ను నోటిఫై చేసినట్లు కమిషనర్ కర్ణన్ వెల్లడించారు. ప్రభుత్వం ప్రజల నుంచి సూచనలను, అభ్యంతరాలను కోరిందని తెలిపారు. ఆ తర్వాత తుది నోటిఫికేషన్ వస్తుందని అన్నారు. ఇప్పటివరకు 3,000కి పైగా అభ్యంతరాలు వచ్చాయని, అభ్యంతరాలను సమర్పించడానికి డిసెంబర్ 17 చివరి తేదీ అని వెల్లడించారు.

జీహెచ్ఎంసీ విస్తరణ గ్రేటర్ హైదరాబాద్‌కు కొత్త శకాన్ని సూచిస్తుందని, మరిన్ని ప్రాంతాలను ఏకీకృత పాలనలోకి తీసుకువస్తుందని, సమాన అభివృద్ధి, మెరుగైన మౌలిక సదుపాయాలు, ప్రజలకు మెరుగైన పౌర సేవలను అందుతాయని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ..మిగతా 2లో



# రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన

## కేంద్రమంత్రులతో వరుస భేటీ

**న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశ రాజధాని ఢిల్లీలో పలువురు కేంద్రమంత్రులను కలిశారు. రెండు రోజుల క్రితం మెస్సీతో మ్యాచ్ అనంతరం ఆయన హైదరాబాద్ నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. రెండు రోజులుగా ఆయన ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. మంగళవారం ఆయన కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్‌లతో భేటీ అయ్యారు.

తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను నిర్మలా సీతారామన్‌కు అందజేశారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లకు పెట్టే ఖర్చును ఎఫ్ఆర్‌బీఎం పరిధి నుంచి తొలగించాలని రేవంత్ రెడ్డి కోరారు. అనంతరం కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో సమావేశమయ్యారు.



### సింగరేణి ఇన్‌ఛార్జి సీఎండీగా

# ఐఏఎస్ అధికారి కృష్ణభాస్కర్



హైదరాబాద్, డిసెంబర్ 16 (ప్రభాత ఉదయం): సింగరేణి సంస్థ ఇన్‌ఛార్జి సీఎండీగా ఐఏఎస్ అధికారి కృష్ణభాస్కర్ నియమితులయ్యారు. ప్రస్తుత ఇన్‌ఛార్జి సీఎండీ బలరాం డిప్యుటేషన్ గడువు ముగియడంతో.. ఆయన స్థానంలో కృష్ణభాస్కర్‌కు ఈ బాధ్యతలు అప్పగించారు. కేంద్ర రెవెన్యూ సర్వీసు నుంచి డిప్యుటేషన్‌పై తెలంగాణకు వచ్చిన బలరాం.. సింగరేణిలో సంచాలకుడిగా, ఇన్‌ఛార్జి సీఎండీగా మొత్తం ఆరేళ్ల పాటు పనిచేశారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చిన అధికారులకు డిప్యుటేషన్ గడువు సాధారణంగా ఐదేళ్లే ద ఉంటుంది. అంతకుమించి.. ఏడాది అదనంగా ఉన్నందున మరోసారి గడువు పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరలేదు.

### మెస్సీ కార్యక్రమంలో గందరగోళం...

# బెంగాల్ మంత్రి రాజీనామా

**రాజీనామా చేసిన క్రీడా శాఖ మంత్రి అరూప్ బిశ్వాస్**

**నిష్పక్షపాత దర్యాప్తు కోసం రాజీనామా చేసినట్లు వెల్లడి**

**మమతా బెనర్జీకి చేతితో రాసిన లేఖను పంపిన బిశ్వాస్**



**కోల్‌కతా, డిసెంబర్ 16 (ప్రభాత ఉదయం)**

కోల్‌కతాలోని సాల్ట్‌లేక్ స్టేడియంలో లియోనెల్ మెస్సీ కార్యక్రమం సందర్భంగా జరిగిన గందరగోళ సంఘటనలపై ప్రభుత్వం దర్యాప్తుకు ఆదేశించడంతో పశ్చిమ బెంగాల్ క్రీడా శాఖ మంత్రి అరూప్ బిశ్వాస్ మంగళవారం రాజీనామా చేశారు. ఈ సంఘటనకు సంబంధించి విమర్శలను ఎదుర్కొన్న ఆయన, స్వేచ్ఛాయుత మరియు న్యాయమైన దర్యాప్తు జరగడం కోసం తాను రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన రాజీనామా పత్రాన్ని ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి అందజేసినట్లు తెలిపారు. దర్యాప్తు ..మిగతా 2లో

## సిడ్నీ ఉగ్రదాడి ఘటన.. నిందితుడికి హైదరాబాద్‌లో మూలాలు




**హైదరాబాద్, డిసెంబర్ 16 (ప్రభాత ఉదయం)**

ఆస్ట్రేలియాలోని సిడ్నీలో ఇటీవల చోటుచేసుకున్న ఉగ్రదాడి ఘటనకు సంబంధించి కీలక విషయం వెలుగులోకి వచ్చింది. బోండీ బీచ్‌లో కాల్పులు జరిపిన నిందితుల్లో ఒకడైన సాజిద్ అక్రమ్ (50) వద్ద భారత పాస్‌పోర్ట్ ఉన్నట్లు ఆస్ట్రేలియా అధికారులు గుర్తించారు. అతడు హైదరాబాద్ నుంచి పాస్‌పోర్టు పొందినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే తెలంగాణ డీజీపీ కార్యాలయం దీనిపై ప్రకటన విడుదల చేసింది. సాజిద్ అక్రమ్ హైదరాబాద్ వ్యక్తి అని వెల్లడించింది.

"బీకామ్ చదివిన సాజిద్ 27 ఏళ్ల క్రితం 1998లో విద్యార్థి వీసాపై ఆస్ట్రేలియా వెళ్లాడు. యూరోపియన్ యువతి వెనెరా గ్రోసోను వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక కుమారుడు నవీద్ అక్రమ్, కుమార్తె. వీరిద్దరూ ఆస్ట్రేలియా పౌరులే. సాజిద్ అక్రమ్ ఇప్పటికీ భారత పాస్‌పోర్టునే వినియోగిస్తున్నాడు. అయితే, హైదరాబాద్‌లో అతడికి అతి తక్కువ కాంటాక్ట్స్ ..మిగతా 2లో

### టీటీడీ కీలక నిర్ణయాలు... అర్చకుల వేతనం

# రూ.45 వేలకు పెంపు



**తిరుపతిలో 20 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ నిర్మాణం**

**అర్చకులు, ఇతర సిబ్బంది వేతనాల్లో భారీ పెంపు**

**ముంబై బాంద్రాలో రూ.14.40 కోట్లతో శ్రీవారి ఆలయానికి ఆమోదం**

**టీటీడీ విద్యాసంస్థల్లో డిజిటల్ క్లాసులు, మధ్యాహ్న భోజన పథకం**

**రథాలు, ధ్వజస్తంభాల కోసం 100 ఎకరాల్లో దివ్య వృక్షాల పెంపకం**

**తిరుమల, డిసెంబర్ 16 (ప్రభాత ఉదయం)**

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పాలకమండలి భక్తుల సౌకర్యం, సంస్థాగత బలోపేతం లక్ష్యంగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. తిరుపతిలో 20 ఎకరాల విస్తీర్ణంలో భారీ ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ నిర్మించాలని, ముంబైలోని బాంద్రాలో శ్రీవారి ఆలయాన్ని ఏర్పాటు చేయాలని తీర్మానించింది. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన మంగళవారం తిరుమలలోని అన్నమయ్య భవనంలో జరిగిన ధర్మకర్తల మండలి సమావేశంలో ఈ మేరకు ఆమోదం తెలిపారు. సమావేశం అనంతరం ఛైర్మన్ బీఆర్ నాయుడు మీడియాకు వివరాలు వెల్లడించారు. భక్తుల కోసం తిరుపతిలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ ప్లానింగ్, ఆర్కిటెక్ట్ నియామకానికి బోర్డు ఆమోదం తెలిపిందన్నారు. అదేవిధంగా, ముంబై బాంద్రాలో ..మిగతా 2లో



### కుమురం భీం జిల్లాలో

# 16 మంది మావోయిస్టుల అరెస్ట్

**ఆదిలాబాద్, డిసెంబర్ 16 (ప్రభాత ఉదయం)**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మావోయిస్టులు ఆశ్రయం పొందాలని చూడటం అలజడి రేకెత్తించింది. కుమురం భీం జిల్లా సిర్పూర్(యు) మండలం బాబ్జీపేట పంచాయతీ పరిధిలోని పెద్దదోబ గూడెంలో ఓ ఇంట్లో మావోయిస్టులు ఉన్నట్లు పోలీసు యంత్రాంగం పసిగట్టింది. కుమురం భీం ఏఎస్పీ చిత్తరంజన్ నేతృత్వంలో ప్రత్యేక బృందం అక్కడికి చేరుకుంది. ఎదురుకాల్పులకు తావులేకుండానే 16 మందిని అదుపులోకి తీసుకుంది. వారి నుంచి ఒక ఏకే-47, మరో రెండు ఇన్సాస్ ఆయుధాలను స్వాధీనం చేసుకుంది. పోలీసులు అరెస్టు చేసిన మావోల్లో తొమ్మిది మంది మహిళలు, మరో ఏడుగురు పురుషులు ఉన్నారు. వీరంతా ఛత్తీస్‌గఢ్ వాసులని తెలుస్తోంది. పట్టుబడిన మావోలతోపాటు షెల్టర్ ఇచ్చిన మరో ముగ్గురు పెద్దదోబ వాసులను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. ప్రత్యేక వాహనంలో హైదరాబాద్‌కు తరలించారు. ఛత్తీస్‌గఢ్‌లో పెద్దఎత్తున ఏరివేత నేపథ్యంలో.. షెల్టర్ కోసం కుమురం భీం జిల్లాకు వచ్చిన మావోలు సెల్‌ఫోన్ వినియోగించటంతో నిఘావర్గాల దృష్టికి వచ్చినట్లు తెలుస్తోంది.

## విలీనం తర్వాత.... దేశంలోనే అతిపెద్ద

# మున్సిపల్ కార్పొరేషన్‌గా జీహెచ్ఎంసీ

**మొదటి పేజీ తరువాయి...**

అన్నారు. కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు తమ సూచనలు, అభ్యంతరాలను ఇస్తే, వాటిని పరిశీలిస్తామని ఆమె అన్నారు.

పార్టీలకు అతీతంగా, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు వార్డుల డీలిమిటేషన్‌పై అభ్యంతరాలను లేవనెత్తారు. రాజకీయ పార్టీలు, కార్పొరేటర్లను సంప్రదించకుండానే డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నోటిఫికేషన్ రాజ్యాంగ విరుద్ధమని, జీహెచ్ఎంసీ చట్టాన్ని ఉల్లంఘించేలా ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ విమర్శించారు.

అభ్యంతరాలను సమర్పించడానికి గడువును పొడిగించాలని ఎమ్మెల్యే దానం నాగేందర్ విజ్ఞప్తి చేశారు. మజ్లిస్ పార్టీని రాజకీయంగా దెబ్బతీసేందుకు డీలిమిటేషన్ జరుగుతోందని మజ్లిస్ పార్టీ ఎమ్మెల్యే అహ్మద్ బలాలా ఆరోపించారు. డీలిమిటేషన్ కోసం అనుసరించిన ప్రమాణాలకు సంబంధించి పూర్తి వివరాలు సమర్పించాలని ఆయన కమిషనర్‌ను డిమాండ్ చేశారు.




## టీటీడీ కీలక నిర్ణయాలు... అర్చకుల వేతనం

# రూ.45 వేలకు పెంపు

**మొదటి పేజీ తరువాయి...**

రూ.14.40 కోట్లతో శ్రీవారి ఆలయ నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. టీటీడీ ఆలయాల్లోని ధ్వజస్తంభాలు, రథాల తయారీకి అవసరమైన కలప కోసం పలమనేరులో 100 ఎకరాల్లో దివ్య వృక్షాలను పెంచే ప్రతిపాదనకు కూడా ఆమోదముద్ర వేశారు.

**ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట**

ఈ సమావేశంలో టీటీడీ ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేశారు. టీటీడీ అనుబంధ ఆలయాల్లో పనిచేస్తున్న 62 మంది అర్చకులు, పరిచారకులు, పోటు వర్కర్లు, ప్రసాదం డిస్ట్రిబ్యూటర్ల వేతనాలను గణనీయంగా పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. దీని ప్రకారం అర్చకుల వేతనాన్ని రూ.25 వేల నుంచి రూ.45 వేలకు, పరిచారకులకు రూ.23,140 నుంచి రూ.30,000కు పెంచారు. పోటు వర్కర్లకు, ప్రసాదం పంపిణీ సిబ్బందికి కూడా వేతనాన్ని రూ.30,000కు పెంచుతూ తీర్మానించారు. శ్రీవారి ఆలయంలో ప్రధాన సన్నిధి యాదవతో పాటు అదనంగా మరో సన్నిధి యాదవ పోస్టు భర్తీకి కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

**విద్య, వైద్య రంగాలకు ప్రోత్సాహం**

విద్యా, వైద్య రంగాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు పాలకమండలి ఆమోదం తెలిపింది. తిరుపతి పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో అత్యాధునిక సౌకర్యాల కోసం అదనంగా రూ.48 కోట్లు కేటాయించారు. టీటీడీ ఆధ్వర్యంలోని 31 విద్యాసంస్థల్లో డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, సీసీ కెమెరాల ఏర్పాటుకు, ఎస్వీ జూనియర్, ఎస్వీడబ్ల్యూ జూనియర్ కళాశాలల్లో డేస్కాలర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాలని నిర్ణయించారు.

ఇంజినీరింగ్ విభాగంలో 60 పోస్టుల భర్తీకి, శ్రీవారి పోటులో 18 సూపర్ వైజర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వ అనుమతి కోరాలని తీర్మానించారు. తిరుమలలోని రహదారులు, కూడళ్లకు వైష్ణవ పురాణాలు, అన్నమాచార్య సంకీర్తనలలోని శ్రీవారి నామాలను పెట్టేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేశారు. తలకోనలోని సిద్ధేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి రూ.14.10 కోట్లు మంజూరు చేశారు. ఈ నిర్ణయాలన్నీ భక్తులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, టీటీడీని మరింత బలోపేతం చేసేందుకు దోహదపడతాయని ఛైర్మన్ బీఆర్ నాయుడు వివరించారు.

# అసెంబ్లీ సమన్వయకర్తగా గొల్ల జాన్ నియామకం

కూకట్ పల్లి, డిసెంబర్ 16 (ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు, తెలంగాణ క్రైస్తవ మైనారిటీల ఆర్థిక సంస్థ చైర్మన్ దీపక్ జాన్ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు గొల్ల జాన్‌ను అసెంబ్లీ సమన్వయకర్తగా నియమించారు. ఈ సందర్భంగాగొల్ల జాన్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు నమ్మకాన్ని మమ్ము కాకుండా తన వంతు కృషి చేస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి నాయకుడిగా అనేక పోరాటాలు చేశానని, ఒక బలమైన విద్యార్థి నాయకుడు నిబద్ధత కలిగిన కాంగ్రెస్ నాయకుడిగా నిలిచానని అన్నారు.



# ఈ నెల 20న సర్పంచ్, వార్డు సభ్యుల పదవి ప్రమాణ స్వీకారం

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16 (ప్రభాత ఉదయం): మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల అనంతరం ఈ నెల 20 వ తేదీన ఆయా గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డ్ లుగా గెలుపొందిన అభ్యర్థుల పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉ ంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఇందుకు సంబంధిత అధికారులు తగు ఏర్పాట్లు చేయాలిసిందిగా ఆదేశించినట్లు తెలిపారు.





# సర్పంచ్ ఎన్నికలలో స్వాతి బాబు అఖండ ఘనవిజయం

### గ్రామ అభివృద్దే లక్ష్యంగా ముందుకెళ్తా

### గ్రామ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపిన నూతన సర్పంచ్ స్వాతి బాబు

కూకట్ పల్లి, డిసెంబర్ 16 (ప్రభాత ఉదయం) సిద్దిపేట నియోజకవర్గం, నంగునూరు మండలం నర్మెట గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన స్వాతి బాబు ఘన విజయం సాధించారు. డిసెంబర్ 14 న జరిగిన రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పై 412 ఓట్ల మెజార్టీతో అఖండ విజయాన్ని సాధించారు. గ్రామ ఉప సర్పంచ్ గా కూచన్ విక్రమ్ ను వార్డ్ మెంబర్ల సమక్షంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్వాతి బాబు మాట్లాడుతూ గ్రామ అభివృద్దే ధ్యేయంగా ముందుకెళ్తానని అన్నారు. ప్రజల మధ్యలో ఉంటూ గ్రామ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. అందరితో కలిసి సిద్దిపేట జిల్లా లో నర్మెట్ట గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దానని అన్నారు. నాపై నమ్మకంతో నాకు ఓట్లు వేసిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, మమ్మల్ని గెలిపించిన గ్రామ ప్రజలందరికీ, బిఆర్ఎస్ పార్టీ పెద్దలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మెస్సీ కార్యక్రమంలో గందరగోళం... బెంగాల్ మంత్రి రాజీనామా

**మొదటి పేజీ తరువాయి...**

నిష్పక్షపాతంగా జరగడం కోసం తాను రాజీనామా చేస్తున్నానని ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి చేతితో రాసిన లేఖలో ఆయన పేర్కొన్నారు. మమతా బెనర్జీకి అత్యంత విశ్వసనీయ అనుచరులలో ఒకరు అరూప్ బిశ్వాస్. తృణమూల్ కాంగ్రెస్‌లో శక్తివంతమైన నాయకుడు. వచ్చే సంవత్సరం అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఏ అవకాశాన్ని వదులుకోవడం లేదని ఈ నిర్ణయం ద్వారా అర్థమవుతోంది. అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ పర్యటన వేళ కోల్‌కతా స్టేడియంలో ఉద్రిక్తతలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. మెస్సీ 20 నిమిషాల్లోనే అక్కడి నుండి వెళ్లిపోవడంతో తీవ్ర నిరాశకు గురైన అభిమానులు స్టేడియంలో కుర్చీలు ధ్వంసం చేసి, గుడ్లు విసిరి గందరగోళం సృష్టించారు. ఈ ఘటనపై బెంగాల్ ప్రభుత్వం దర్యాప్తు చేస్తున్న సమయంలో రాజీనామా వంటి కీలక పరిణామం చోటు చేసుకుంది.

# సిడ్నీ ఉగ్రదాడి ఘటన.. నిందితుడికి హైదరాబాద్‌లో మూలాలు

**మొదటి పేజీ తరువాయి...**

ఉన్నాయి. ఆస్ట్రేలియాకు వలస వెళ్లాక సాజిద్ ఆరుసార్లు భారత్‌కు వచ్చాడు. కుటుంబ, ఆస్తులకు సంబంధించిన వ్యవహారాల కోసమే ఇక్కడకు వచ్చాడు. హైదరాబాద్‌లో ఉన్నప్పుడు అతడికి ఎలాంటి నేర చరిత్ర లేదు. ఉగ్రవాదులతో సాజిద్‌కు సంబంధాలపై తమకేమీ తెలియదని హైదరాబాద్‌లోని కుటుంబసభ్యులు తెలిపారు" అని తెలంగాణ డీజీపీ కార్యాలయం తమ ప్రకటనలో వెల్లడించింది.

**ఉగ్రవాదులు తండ్రీ కుమారులే..**

సిడ్నీలోని బోండీ బీచ్‌లో ఆదివారం యూదులు 'హనుక్కా ఉత్సవం చేసుకుంటుండగా ఈ ఉగ్రదాడి జరిగిన సంగతి తెలిసిందే. సాజిద్ అక్రమ్, అతడి కుమారుడు 24 ఏళ్ల నవీద్ అక్రమ్.. విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. సమాచారమందుకున్న పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని ఎదురుకాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో సాజిద్ హతమవ్వగా.. నవీద్‌ను పోలీసులు అరెస్టు చేశారు. వీరికి ఉగ్రవాద సంస్థ ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా(ఐసిస్)తో సంబంధాలున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో 15 మంది ప్రాణాలు కోల్పోయారు.

# రోడ్డు మధ్యలో ప్రమాదకరంగా మారిన గుంత పట్టించుకోని అధికారులు.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( నాగారం సర్కిల్ ) డిసెంబర్ 16 ( ప్రభాత ఉదయం ):- నాగారం విలేజ్ కి వెళ్లే రోడ్డులోని బంగారు మైసమ్మ ఆలయం వద్ద రోడ్డు మధ్యలో పెద్ద గుంత ఏర్పడి ప్రమాద భరితంగా మారింది. నాగారం మున్సిపాలిటీ ఉ న్నప్పుడే గత మూడు నెలల క్రితం ఓల్డ్ మధ్యలో గుంత ఏర్పడి వాహనదారులకు ప్రాణ సంకటంగా మారిందని స్థానికులు ఆందోళన చేశారు. ఇంటివలె నాగారం మున్సిపాలిటీ గ్రేటర్ హైదరాబాదులో విలీన చేసిన విషయం పాఠకులకు విదితమే. రోడ్డు మరమ్మతులు చేపడతారేమోనని స్థానికులు ఎదురుచూశారన్న వాదనలు వినిపిస్తున్నాయి. రాత్రి వేళలో ద్విచక్ర వాహనాలతో పాటు పాదచార్యులు ప్రమాదాలకు గురవుతున్న అధికారులు చోద్యం చేస్తున్నారని స్థానికులు ఆరోపించారు. ఎప్పటికైనా సంబంధం అధికారులు ప్రమాద భరితంగా రోడ్డు మధ్యలో ఉన్న గుంతను పూర్చి ప్రజలకు అణువుగా మార్చాలని సంబంధిత అధికారులకు స్థానికులు కోరారు.



# ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు లేఖకు స్పందించిన ప్రభుత్వం

### ఐడీపీఎల్ భూములపై విజిలెన్స్ విచారణ

### ప్రభుత్వ నిర్ణయం ఏమ్మెల్యే నిజాయితీకి నిదర్శనం

కూకట్ పల్లి, డిసెంబర్ 16 (ప్రభాత ఉ దయం) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఐడీపీఎల్ భూములపై సమగ్ర విచారణ జరిపించాలని, అక్రమాలకు, కబ్జాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాసిన లేఖకు ప్రభుత్వం స్పందించింది. ఐడీపీఎల్ భూములపై విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశించడాన్ని ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్వాగతించారు. విచారణ చేయాలని కోరడమే తన నిజాయితీకి నిదర్శనమన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో తనను రాజకీయంగా ఎదుర్కోలేక కబ్జాల పేరుతో ఆరోపణలు చేస్తున్న నాయకులు ఇప్పటికైనా వారి వద్ద ఆధారాలు ఉంటే ప్రభుత్వానికి ఇవ్వాలని, మీడియా సంస్థలు కూడా ఆరోపణలకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఆధారాలను చూడాలని కోరారు. గతంలోనూ తాను సంబంధిత అధికారులకు, కలెక్టర్ కు కబ్జాలపై ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోలేదన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఐడీపీఎల్ భూములపై విచారణ జరపలేదని రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు.



# పాపిరెడ్డి నగర్ లోని ట్రాన్స్ఫార్మర్స్ చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలి

### పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్

కూకట్ పల్లి, డిసెంబర్ 16 (ప్రభాత ఉదయం) పాపిరెడ్డి నగర్ బస్తీలోగల ట్రాన్స్ఫార్మర్స్ చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలని పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ అన్నారు. మంగళవారం బస్తిబాట కార్యక్రమంలో భాగంగా శేరిలింగంపల్లి నియోజక వర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపి రెడ్డి నగర్ డి జి ఎస్ పి డి సి ఎల్ ఎలెక్ట్రిసిటీ అధికారులు డి ఈ జన ప్రియ, ఏ ఈ పీరు నాయక్ ల తో కలిసి పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి పాపిరెడ్డి నగర్ లోని పలు వీధులలో స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ లను పరిశీలించారు. ట్రాన్స్ఫార్మర్స్ చుట్టూ కంచె, కేబులింగ్ వంటి వాటిని గుర్తించి సమస్యలను వెంటనే పరిష్కారం చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ కంచె లేకుంటే తరచూ ప్రమాదాలు జరిగే అవకాశం ఉ ంటుందని, ఎక్కడెక్కడ సమస్యలు ఉ న్నాయో వాటిని గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్మేనులు తులసీ రామ్, మణికంఠ లతో పాటు సీనియర్ నాయకులు వావిల్ల బుగ్గయ్య, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, శ్రీకాంత్, రాములు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



# పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

### డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో..చక్కటి ఏర్పాట్లు

### అధికారులను అభినందించిన..ఎలక్షన్ అబ్జర్వర్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16(ప్రభాత ఉదయం): గ్రామ పంచాయితీ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని ఎన్నికల పరిశీలకులు రవికిరణ్,జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. నేడు జరిగే గ్రామ పంచాయితీ మూడవ విడత ఎన్నికల సందర్భంగా పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని మంగళవారం ఎలక్షన్ అబ్జర్వర్ రవి కిరణ్, జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బంది తమకు ఇచ్చే పోలింగ్ సామాగ్రిని చెక్ లిస్ట్ లో సరిచూసుకోవాలన్నారు. ఆయా గ్రామ పంచాయతీలలోని పోలింగ్ స్టేషన్లకు వెళ్లాక ఇబ్బంది పడకుండా పోలింగ్ నిర్వహణకు అవసరమైన ప్రతి ఒక్క వస్తువును ప్రీసైడింగ్ అధికారులు తమ వద్ద ఉంచుకోవాలన్నారు. రిజర్వ్ కౌంటర్లో ఎంతమంది అధికారులు రిపోర్టు చేసారో పరిశీలించి, అవసరమైన గ్రామ పంచాయితీలలో వారు విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. స్పెషల్ కౌంటర్లో బ్యాలెట్ పేపర్స్ తో పాటు



ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేస్తున్న దృశ్యం

పోలింగ్ కు అవసరమైన వివిధ ఫారాలను, కవర్లను, ఇతర సామాగ్రిని పరిశీలించారు. పోలింగ్ విధులు నిర్వర్తించే అధికారులు డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో రిపోర్టింగ్ చేశాక... రూట్ వారీగా సంబంధిత గ్రామ పంచాయతీలకు పోలింగ్ మెటీరియల్ తో వెళ్లేందుకు జోనల్ అధికారులు సహకరించాలన్నారు. పోలింగ్ నిర్వహణకు ఇదివరకే శిక్షణ పూర్తి చేసుకున్న ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్, ఇతర పోలింగ్ అధికారులకు ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలోనే సంబంధిత రిటర్నింగ్ అధికారులతో మాట్లాడి పరిష్కరించుకోవాలన్నారు. ప్రీసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బంది సాయంత్రంలోగా తమకు కేటాయించిన ఆయా గ్రామ పంచాయతీల పోలింగ్ కేంద్రాలకు చేరుకొని నేడు ఉదయం ఏడు గంటలకు



పోలింగ్ ప్రక్రియ ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో చేసిన ఏర్పాట్లు బాగున్నాయని ఎలక్షన్ అబ్జర్వర్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమం లో డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఆర్డీ ఓ లు, తహసీల్దార్ లు, ఎంపీడీఓ లు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల టౌన్, డిసెంబర్ 16(ప్రభాత ఉదయం) గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని గద్వాల ఎమ్మెల్యే బండ్లకృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గద్వాల నియోజకవర్గంలో రెండో విడత ఎలక్షన్లో విజయం సాధించిన సర్పంచులు గద్వాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గెలుపొందిన సర్పంచులు, ఉప సర్పంచులు పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే అబినందించారు. అలాగే కేటిదొడ్డి మండలం పూజారీ తండా గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన రాజునాయక్ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నన్ను నమ్మి అభివృద్ధి కోరుకొని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతిపక్షాలు అసత్య ఆరోపణలు చేసినా, ప్రజలు అభివృద్ధి వైపు నిలిచిన కాంగ్రెస్ పార్టీ మద్దతు దారులను మెజారిటీతో గెలిపించడం సంతోషంగా ఉందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతుతో ప్రజలు గ్రామాల అభివృద్ధి గురించి ఆలోచిస్తున్నారని, దాని సాక్ష్యమే కాంగ్రెస్ మద్దతు దారుల గెలుపు అని అన్నారు. నాపై నమ్మకంతో సర్పంచులు, పాలకవర్గ సభ్యులు నాతో కలిసి నడవడానికి ముందుకు వచ్చారని, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



41 రోజుల పాటు నిష్ఠ నియమాలతో అయ్యప్ప స్వామి మండల కాలం దీక్ష పూర్తి చేసుకున్న స్వాములు మంగళవారం హైదర్ గూడ మల్కిదాస్ హనుమాన్ దేవాలయం నుంచి శబరిమల కు బయలు దేరి వెళ్లారు. కిరణ్ చారి గురుస్వామి ఆధ్వర్యంలో 13 మంది శబరికి వెళ్లిన వారిలో ఉన్నారు. వారికి కిట్టు గురుస్వామి ఇరుముడి ధరింప చేయగా, కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎన్ మల్లారెడ్డి, ఎస్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

- బుద్వేల్, ప్రభాత ఉదయం

## దేవాలయానికి వెళ్లి వస్తానని చెప్పి బయటకు వచ్చిన గోదావరి ఈసా కాలువ లో శవమైంది

బుద్వేల్, డిసెంబరు 16 (ప్రభాత ఉదయం) : ఆమె పేరు గోదావరి... నాలుగు రోజుల క్రితం దేవాలయానికి వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి బయటకు వచ్చింది. మంగళవారం కిస్మత్పూర్ బ్రిడ్జి వద్ద ఈసా కాలువలో శవమై కనిపించింది. దీంతో ఆమె కుమారులు తమ తల్లి మరణం గురించి బోరున విలపిస్తున్నారు. వివరాలు రాజేంద్రనగర్ ఏఎస్ఐ పెంట్యా నాయక్ కథనం ప్రకారం ఈ చిదంగా ఉన్నాయి... బండ్లగూడ జాగీర్ బృందావన్ కాలనీలో జి గోదావరి (58) ఇద్దరు కుమారులు నివాసం ఉంటారు. అమె భర్త వీరాశెట్టి మరణించాడు. గోదావరి ఇద్దరు కుమారులు వద్ద నివాసం ఉంటుంది. ఆమెకు అప్పుడప్పుడు మతి స్థిమితం సరిగ్గా ఉండదు. ఈ నెల 13న సాయంత్రం 6 గంటల సమయంలో దేవాలయానికి వెళ్లి వస్తానని చెప్పి ఇంట్లో నుంచి బయటకు వచ్చింది. ఎంతకు ఆమె ఇంటికి తిరిగి రాలేదు. ఆమె కోసం వెతికిన కుమారులకు ఫలితం కనిపించలేదు. దీంతో తమ తల్లి కనిపించడం లేదని ఆమె కుమారుడు జి ఉమాకాంత్ రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కనిపించకుండ పోయిన గోదావరి మంగళవారం కిస్మత్పూర్ బ్రిడ్జి వద్ద ఈసా కాలువ లో శవమై కనిపించింది. చూసిన మేకల కాపరులు రాజేం ద్రనగర్ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గోదావరి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి మృతదేహాన్ని బయటకు తీసి పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు ను రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



జి గోదావరి



## గూగుల్ మాటవిని నదిలోకి వెళ్లిన లారీ..!

అమరచింత, డిసెంబర్16 (ప్రభాత ఉదయం)గూగుల్ మాట విని ఓ లారీ డ్రైవర్ లారీని నదిలోకి తీసుకు వెళ్లిన ఘటన వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్ లోని బేతం చర్ల నుంచి తెలంగాణ రాష్ట్రంలోని మక్తల్ పట్టణానికి బండల లోడ్ ను తీసుకు వస్తున్న లారీ డ్రైవర్ భాషా కు, చేదు అనుభవం ఎదురైంది.కొత్తకోట నేషనల్ హైవే 44 మీదుగా ఆత్మకూర్ నుంచి మక్తల్ వెళ్లేందుకు గూగుల్ మ్యాప్ వేసుకుని డ్రైవింగ్ చేస్తూ, ఆత్మకూర్ చౌరస్తా చేరుకున్నాడు లారీ డ్రైవర్. అటు నుంచి కుడి వైపు వెళ్లకుండా ఎదురుగా ఉన్న దారిలో మూడు కిలోమీటర్ల మేర ప్రయాణం కొనసాగించాడు.మక్తల్ వెళ్లే రూటు ఎటువైపో తెలుసుకుందామంటే ఆ సమయంలో ఎవరు కనిపించక పోవడంతో గూగుల్ మ్యాప్ చూస్తూ డ్రైవింగ్ చేసినట్లు భాషా తెలిపారు.ఆ గూగుల్ మ్యాప్ దారి కాస్త లోయర్ జూరాల నది వైపు చూపించడంతో, తెల్లవారుజామున నిద్ర మత్తులో ఉన్న డ్రైవర్ నది లోకి లారీని తీసుకెళ్లాడు.నది దగ్గరలో నీళ్లు కనిపించడంతో ఒక్క సారిగా ఉలిక్కిపడి మేల్కొన్న డ్రైవర్, వెంటనే లారీ బ్రేక్ లు వేశాడు.దింతో తృట్టిలో ప్రమాదం తప్పింది.కొంత మేర నది లోతుల్లోకి వెళ్లిన లారీని అన్లోడ్ చేసి వెన్నకి తీసేందుకు స్థానికులు నానా అవస్థలు పడ్డారు.



పీడీపీ సమీపంలోని 201 పిల్లర్ వద్ద డీ మార్ట్ ముందు చలికి వణుకుతు పడుకుని ఉన్న వృ ద్దుడు సుల్తాన్ (65) ను మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ డిప్యూటీ ప్రాజెక్టు ఆఫీసర్ డాక్టర్ స్వాతి ఆధ్వర్యంలో చౌటుప్పల్ వద్ద అనాథ ఆశ్రమానికి తరలించారు. చలిలో వణుకుతు ఉన్న అతనికి మంచి జీవితాన్ని ఇవ్వాలనే ఉద్దేశ్యంతో అక్కడి ను ంచి పంపించడం జరిగిందని ఆమె అన్నారు. కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్లు లక్ష్మణ్, విజయేందర్, విజయ్, రేణుక, ఉపేందర్, ట్రాఫిక్. లా అండ్ ఆర్డర్ పోలీసులు పాల్గొన్నారు.

- బుద్వేల్, ప్రభాత ఉదయం




సమావేశంలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు

## ఈ నెల 18 నుంచి 31 వరకు రంగారెడ్డి జిల్లాలో కుష్టు వ్యాధి లక్షణాలపై సర్వే

బుద్వేల్, డిసెంబరు 16 (ప్రభాత ఉదయం): రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఈ నెల 18 నుంచి 31వ తేదీ వరకు కుష్టు వ్యాధి గుర్తింపు ఉద్యమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ లలితా దేవి తెలిపారు. మంగళవారం శివరాంపల్లిలోని రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె వివరాలను వెల్లడించారు. ఆశా కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి కుష్టు వ్యాధి లక్షణాలపై అవగాహన కల్పించి పరీక్షలు చేసా రన్నారు. అనుమానం ఉన్న వారిని దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపిస్తారన్నారు. జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పాపారావు మాట్లాడుతూ, వ్యాధి వ్యాప్తి చెందే విధానం, లక్షణాలు, చికత్స గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.



## చిన్న జాతరలో పాత స్థలాలోనే అంగళ్లు వేసుకోవడానికి అనుమతులు ఇవ్వాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్16(ప్రభాత ఉదయం)గద్వాల పట్టణంలోని భీంనగర్ లో గల సంతాన వేణు గోపాల్ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా జరుగు చిన్న జాతర సందర్భంగా రోడ్డు పక్కన అంగళ్లు వేసుకుని వ్యాపారం చేసుకునేలా అనుమతులు ఇవ్వాలని మంగళవారం గద్వాల్ మున్సిపల్ కమిషనర్ జానకీరామ్ సాగర్‌ను ఎస్సీ 57 ఉపకులాల ఉమ్మడి మహబూబనగర్ జిల్లా అధ్యక్షులు ఆకుల రామచంద్రుడు విన్నపించారు. ఈ సందర్భంగా చిరు వ్యాపారస్థులు మాట్లాడుతూ... గద్వాల పట్టణంలో రాజుల కాలం నుండి శ్రీ సంతాన వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కృష్ణవేణి చౌక్ నుండి నదీ అగ్రహారం రోడ్డు వరకు రోడ్డు పక్కన ఆటవస్తువులు, మిఠాయి దుకాణాలు,అనేక రకాల దుకాణాలు వేసుకుని వ్యాపారాలు కొనసాగిస్తూ జీవనోపాధి పొందేవారమన్నారు. కానీ ఈ సంవత్సరం ఒక వ్యక్తి కోర్టుకు వెళ్లి చిన్న జాతరలో వేసే అంగళ్లను ఇక్కడ వేయరాదని కోర్టు ద్వారా ఆర్డర్ కాపీ తీసుకవరావడం జరిగిందన్నారు. కోర్టు ఆర్డర్ ను గౌరవిస్తామని, కాని చిన్న జాతరలో చిరువ్యాపారుల ప్రధాన జీవనోపాధి కోల్పోయే అవకాశం ఉందని, దీంతో పాటు చిరు వ్యాపారస్తులు ఆర్థికంగా చాలా నష్టపోయే అవకాశం ఉందన్నారు. కృష్ణవేణి చౌరస్తా నుండి నదీ అగ్రహారం రోడ్డు వరకు రోడ్డుపక్కన అంగళ్లను , పట్టణం పరిధిలోగల పీజేపీ కాలువ అవతల వేసుకోవడం వల్ల వినియోగదారులతో పాటు జాతరకు వచ్చే మహిళలకు, పిల్లలకు రక్షణ పరంగా కూడా ఇబ్బందులు కలుగొచ్చన్నారు. అలాగే పీజేపీ కాలువ అవతల దొంగల బెడద ఏర్పడొచ్చని, చిరు వ్యాపారులు భయాందోళనకు గురయ్యే అవకాశం ఉందన్నారు. కావున గద్వాల మున్సిపల్ అధికారులు స్పందించి చిరు వ్యాపారులపై దయవుంచి ఎప్పటిలాగానే చిన్న జాతరలో వేసుకునే అంగళ్లను పాత స్థలంలోనే ఏర్పాటు చేసుకునేలా అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో హొలియా దాసరి సీనియర్ నాయకుడు చిన్న కృష్ణయ్య, డోన్ రాముడు, ఆకుల వెంకటేష్, నరసింహులు, రాజు సుంకన్న, చిరు వ్యాపారస్తులు పాల్గొన్నారు.



## డివిజన్ల మార్పు విషయంలో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారు

### కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

బుద్వేల్, డిసెంబరు 16 (ప్రభాత ఉదయం) : డివిజన్ల విభజన పై అధికారులు పునరాలోచించి అవసరమున్న ప్రాంతంలో డివిజన్లను పెంచాలని మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి నగర మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. మంగళవారం జరిగిన గ్రేటర్ కౌన్సిల్ లో ఆయన మాట్లాడుతూ, మైలార్దేవుపల్లి డివిజన్లో ఉండే గగన్పహడ్ ను బవానీకాలనీ, ప్రేమావతి పేట్ బస్తీలను రాజేంద్రనగర్ లో చేర్చారని ఇది కరెక్టు కాదన్నారు. రాజేంద్రనగర్ డివిజన్లో ఉన్న శివరాంపల్లిని సులేమాన్ నగర్ లో చేర్చారన్నారు. అత్తాపూర్, మైలార్దేవుపల్లి డివిజన్లను మూడు చొప్పున డివిజన్లుగా మార్చితే బాగుండేదన్నారు. శంషాబాద్ లో కూడా మూడు డివిజన్లు ఏర్పాటు చేయాలన్నారు. కొన్ని డివిజన్లలో 15వేల ఓట్లు మాత్రమే ఉంటే మరి కొన్ని డివిజన్లలో 50వేల ఓట్లు ఉన్నాయని, ఇదేం పద్దతి అని ప్రశ్నించారు. దీనిపై అధికారులు పునరాలోచించాలన్నారు.

డి లిమిటేషన్ పై జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న బొంతు శ్రీదేవి యాదవ్...



## చెర్లపల్లి డివిజన్ రెండు డివిజన్లుగా ఏర్పడినాయి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( చర్లపల్లి డివిజన్ ) డిసెంబర్ 16 ( ప్రభాత ఉదయం ):- చర్లపల్లి డివిజన్ రెండు డివిజన్ గా ఏర్పాటు చేసిన వాటి మీద స్థానికుల ఫిర్యాదులు వచ్చాయని స్థానిక కార్పొరేటర్ మొంటు శ్రీదేవి యాదవ్ అన్నారు. మంగళవారం జిహెచ్ఎంసి నూతనంగా ఏర్పడ్డ డివిజన్ల గురించి జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేసిన జిహెచ్ఎంసి కమిషనర్, మేయర్ ,డిప్యూటీ మేయర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులతో సమావేశం జరిగింది. సమావేశంలో రంజాన్ కార్పొరేటర్ గొంతు శ్రీదేవి మాట్లాడుతూ చర్లపల్లి డివిజన్ సంబంధించి రెండు డివిజన్ లు ఏర్పాటు అయినందున వాటి మీద వచ్చిన ఫిర్యాదులను, సూచనలను సమావేశంలో ప్రస్తావించినట్లు ఆమె తెలిపారు.

# జవహర్ నగర్‌లో పాత ఇండ్ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలి: వజ్రేష్ యాదవ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ) డిసెంబర్ 16 ( ప్రభాత ఉదయం ):- జవహర్ నగర్ లో గత 30 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న వారి పాత ఇండ్ల నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జి తోటకూర వజ్రేస్ యాదవ్ అన్నారు. మంగళవారం మేడ్చల్ నియోజకవర్గం లోని జవహర్ నగర్ సర్కిల్ లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనూ చౌదరిని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ కలిసి పలు సమస్యలపై వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న జవహర్ నగర్ ప్రజల పాత ఇంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాలని కలెక్టర్కు వినతి పత్రం ద్వారా విన్నవించినట్లు చెప్పారు. జవహర్ నగర్ మీని భారత దేశంగా పిలువబడిన ఇక్కడ సుమారు200 కాలనీలు విస్తరించిందన్నారు. జవహర్ నగర్ లో దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు నివాసం ఉంటున్నారన్నారు. గత 30 సంవత్సరాల నుండి నివాసం ఉంటున్న వీరికి పాత ఇండ్ల స్థానంలో నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడానికి లేదా పాత ఇంటి స్థానంలో పక్కా ఇంటి నిర్మాణం చేపట్టడానికి కూడా అనుమతులు మంజూరు చేయాడం లేదని కలెక్టర్ కు వినతిపత్రం ద్వారా వివరించామన్నారు. గత ప్రభుత్వాలు ఇచ్చిన 58,59 జీవో ద్వారా వచ్చిన పట్టాలు ఇప్పుడు నూతనంగా ఇండ్లు కట్టుకోవడానికి అనుమతులు ఇవ్వక పోవడంతో ఏం చేయాలో తెలియక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ కు వివరించినట్లు చెప్పారు. అదే విధంగా ఇంకా మిగిలిన ఖాళీ స్థలాల అంశం న్యాయస్థానంలో ఉండడంతో అక్కడ చేపట్టాల్సిన ఒపెన్ జిమ్,సమీకృత మార్కెట్ నిర్మాణం, క్రీడా ప్రాంగణం లాంటివి పెండింగ్‌లో ఉండడంతో పనులు జరగకపోవాడంతో ఖాళీ స్థలాలను కొందరు ప్రయివేటు వ్యక్తులు కబ్జా చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. కబ్జాలకు గురికాకుండా తక్షణమే పరిష్కారం చూపి భూములు కాపాడాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



జవహర్ నగర్ సమస్యలపై జిల్లా కలెక్టర్ ను కలిసిన వజ్రేష్ యాదవ్. జవహర్ నగర్ లో



అవార్డును అందుకుంటున్న కావేరి విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ డాక్టర్ వి.ప్రవీణ్ రావు

## కావేరి విశ్వవిద్యాలయానికి “తెలంగాణ ఉత్తమ విశ్వవిద్యాలయ పురస్కారం”

హైదరాబాద్, డిసెంబర్ 16(ప్రభాత ఉదయం)న్యూఢిల్లీలో జరిగిన ప్రైడ్ ఆఫ్ నేషన్ అవార్డ్స్ 2025 వేడుకలో కావేరి విశ్వవిద్యాలయానికి “తెలంగాణ ఉత్తమ విశ్వవిద్యాలయం”పురస్కారం లభించింది.ఈ అవార్డును కావేరి విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ డాక్టర్ వి.ప్రవీణ్ రావు అందుకున్నారు.ఈ కార్యక్రమాన్ని న్యూఢిల్లీకి చెందిన వెటరన్స్ ఇండియా,జాతీయ సంస్థలతో కలిసి సంయుక్తంగా నిర్వహించింది.ఏఐసీటీఈ (ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్),ఎన్‌బీఏ (నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్),ఏఐయూ(అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్)కింది అంశాలలో కావేరి విశ్వవిద్యాలయం కృషికి గుర్తింపుగా ఈ ప్రతిష్టాత్మక పురస్కారం ప్రదానం చేయబడింది.జాతీయవాదం మరియు దేశభక్తి పట్ల దాని నిబద్ధత,విద్యారంగం ద్వారా దేశ నిర్మాణంలో శ్రేష్ఠత,యువత సాధికారత, నాయకత్వం,సమాజ సేవ కార్యక్రమాలు,విద్యార్థులను భవిష్యత్ దేశ నిర్మాతలుగా తీర్చిదిద్దే విలువ ఆధారిత విద్యా కార్యక్రమాల అమలుకు లభించింది.ఈ సందర్భంగా ఛాన్సలర్ జి.వి.భాస్కర్ రావు తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఈ అవార్డు గత విజయాలను గౌరవించడమే కాకుండా,సాంప్రదాయ విద్య , జాతీయ విలువలతో కూడిన పరివర్తనాత్మక విద్యను అందించే తమ లక్ష్యాన్ని కొనసాగించాలనే విశ్వవిద్యాలయ బాధ్యతను బలపరుస్తుందని అన్నారు.ఈ అవార్డు ప్రదానోత్సవంలో కింది ప్రముఖనాయకులతో పాటు పలువురు విశిష్ట అతిథులు పాల్గొన్నారు.ప్రొఫెసర్ అనిల్ సహస్రబుద్ధే,నాక్ %డ%ఎన్‌బీఏ ఛైర్మన్‌కేంద్ర రక్షణశాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్,ఏఐసీటీఈ ఛైర్మన్ ప్రొఫెసర్ టి.జి.సీతారాం,ఏఐయూ అధ్యక్షుడు ప్రొఫెసర్ వినయ్ కుమార్ పాఠక్,రిజిస్ట్రార్,డీన్‌లు,విభాగాధిపతులు,అధ్యాపకులు , విద్యార్థులతో పాటు కావేరివిశ్వవిద్యాలయ సభ్యులు ఈ విజయం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.




స్వచ్ఛ ఫక్వాడ లో పాల్గొన్న శాస్త్రవేత్తలు, ఉద్యోగులు

## స్వచ్ఛత పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి :

### డాక్టర్ ఆర్ ఎం సుందరం

బుద్వేల్, డిసెంబరు 16 (ప్రభాత ఉదయం) : శుభ్రత, పారిశుధ్యం, ఆరోగ్యకరమైన పర్యావరణం పట్ల సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు నిబద్ధత కలిగి ముందుకు సాగాలని రాజేంద్రనగర్ లోని భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి కి చెందిన జాతీయ వరి పరిశోధన సంస్థ (ఐఐఆర్ఆర్) డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం అన్నారు. మంగళవారం ఐఐఆర్ఆర్ లో స్వచ్ఛత ఫక్వడా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉద్యోగులు, శాస్త్రవేత్తలు తాము నివసిస్తున్న ప్రాంతాలను, పనిచేస్తున్న సంస్థ ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ నెల 31 వరకు ఐఐఆర్ఆర్ లో స్వచ్ఛత ఫక్వడా కార్యక్రమాలను నిర్వహిస్తా మన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం గురించి వ్యాసరచన, వక్తృత్వం, పెయింటింగ్ తదితర పోటీల ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఐఐఆర్ఆర్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శితాంశు కుమార్ హిందీ లో స్వచ్ఛత ప్రతిజ్ఞ ను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఐఐఆర్అల్ కు చెందిన శాస్త్రవేత్త డాక్టర్ వి. చిన్నబాబు నాయక్ వారి బృందంతో విజయవంతం గా చేపట్టారు. ప్రతి ఒక్కరు పరిశుభ్రత పట్ల అవగాహన కలిగి ఉండటం మంచిదన్నారు.



మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి..

## ఉప్పల్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని బోడుప్పల్‌కు తరలించవద్దు: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (ఉప్పల్ నియోజకవర్గం) డిసెంబర్ 16 (ప్రభాత ఉదయం): ఉప్పల్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని బోడుప్పల్ కు తరలించవద్దని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం ఉప్పల్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని బొడుప్పల్ కి తరలించవద్దు అని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ సచివాలయం లో కలిసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంత్రికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని బోడుప్పల్ కు తరలించవద్దని మంత్రికి విన్నవించినట్లు చెప్పారు. అలాగే కాప్రా సబ్ రిజిస్టర్ కార్యాలయం నూతన భవనం ఏర్పాటు చేయాలని మంత్రిని కోరమన్నారు. మంత్రి సానుకూలంగా స్పందించి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

### టీజీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ చక్రపాణి

మెహిదీపట్నం, డిసెంబర్ 16(ప్రభాత ఉదయం) విద్యుత్ వినియోగదారుల డిమాండ్ కు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తామని టీజీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ (కమర్షియల్) చక్రపాణి అన్నారు. మంగళవారం మెహిదీపట్నం డివిజన్ లో విద్యుత్ ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా ఆయన హిమాయిన్ నగర్ నగర్ లో విద్యుత్ సెంట్రల్ సర్కిల్ ఎస్ ఇ చంద్రమోహన్, డిఇ శ్రీధర్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఆర్ బిక్కు, సాయికుమార్, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాసరావు లతో కలిసి వివిధ ప్రాంతాలలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ చక్రపాణి మాట్లాడుతూ.. రాబోయే వేసవిలో విద్యుత్ సమస్య తలెత్తకుండా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజలు విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించి సంస్థ అభ్యున్నతికి సహకరించాలన్నారు.



గ్రేటర్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్



మాట్లాడుతున్న కార్పొరేటర్ పి అర్చన జయప్రకాష్

## రాజేంద్రనగర్ నియోజకవర్గంలో డివిజన్ల సంఖ్యను పెంచాలి : ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్

### శివరాంపల్లి బస్తీని రాజేంద్రనగర్ డివిజన్‌లోనే ఉంచాలి

### కార్పొరేటర్ పి.అర్చన జయప్రకాశ్

బుద్వేల్, డిసెంబరు 16 (ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో గ్రేటర్ అధికారులు డివిజన్ల విభజన ను ఇష్టానుసారంగా చేపట్టారని ఎమ్మెల్యే టిప్రకాశ్ గౌడ్ ఆరోపిం చారు. ఇదే విషయమై మంగళవారం గ్రేటర్ కౌన్సిల్ సమావేశంలో మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. ఒక లక్షా 11వేల ఓటర్ల వరకు ఉన్న మైలార్దేవుపల్లి డివిజన్లో మూడు డివిజన్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా రెండు డివిజన్లు మాత్రమే చేశారన్నారు. 60వుల జనాభఉన్న మణికొండలో సైతం రెండు డివిజన్లను మాత్రమే ఏర్పాటు చేశారన్నారు. అంతకన్నా తక్కువ ఓటర్లు ఉన్న జల్పల్లిలో మూడు డివిజన్లు ఏర్పాటు చేశారని, ఇదెక్కడి న్యాయం అన్నారు. శంషాబాద్ లో కూడా రెండు డివిజన్లు మాత్రమే ఏర్పాటు చేశారన్నారు. వీటిపై అధికారులు పునపరిశీలన చేసి డివిజన్లను పెంచాలన్నారు.

**శివరాంపల్లి బస్తీని రాజేంద్రనగర్ డివిజన్లోనే ఉంచాలి : కార్పొరేటర్ పి. అర్చన జయప్రకాశ్ :**

తాను ప్రాతినిధ్యం వహిస్తున్న రాజేంద్రనగర్ డివిజన్ లో ప్రస్తుతం నేను నివాసం ఉండే శివరాం పల్లి బస్తీ వస్తుందని, ఆ ప్రాంతాన్ని ప్రస్తుతం అధికారులు సులేమాన్ నగర్ డివిజన్ లో చేర్చడం సమంజసం కాదని రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ పి.అర్చన జయప్రకాశ్ అన్నారు. శివరాంపల్లి ని రాజేంద్రనగర్ డివిజన్లోనే ఉంచాలని. అదే సమయంలో ఉప్పర్ పల్లి ప్రాంతాన్ని కూడా రాజేంద్రనగర్ డివిజన్ లోనే ఉంచాలన్నారు. డివిజన్లను ఇష్టానుసారంగా మార్చడం బాధాకరమన్నారు.



## ఆశాల పట్ల ప్రభుత్వ అధికారుల నిరంకుశ వైఖరిని విడనాడాలి: అనిత

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ ) డిసెంబర్ 16 ( ప్రభాత ఉదయం ):- ఆశాలతో ఆన్లైన్ పేరుతో వెట్టి చాకిరి చేయిస్తున్న అధికారుల వేధింపులను అరికట్టాలని మేడ్చల్ జిల్లా ఆశ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు అనిత అన్నారు. మంగళవారం ఆశా వర్కర్ల రిలే నిరాహార దీక్షలో భాగంగా రెండవ రోజు మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రధాన ముఖ ద్వారం వద్ద రిలే నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా లో 900 మంది ఆశా వర్కర్లను గత మూడు సంవత్సరాల క్రితం పనిలోకి తీసుకున్నారని అన్నారు. పనిలో చేరే ముందు కానీ చేరిన తర్వాత గాని ఆశాలకు ఎలాంటి శిక్షణ ఇవ్వలేదని చెప్పారు. ఆశ వర్కర్లు గ్రామాలలో తిరుగుతూ గర్భిణీ స్త్రీల ఆరోగ్యం కాపాడుతూ ప్రభుత్వం చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నారని అన్నారు. గ్రామాలలో ప్రతిరోజు సుమారు 15 కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లి ప్రజలకు సేవ చేస్తున్నారని అన్నారు. ఆశాలతో ఆన్లైన్ పని, పారితోషికం లేని పనులు చేయించరాదని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకే ఆశా వర్కర్లకు 18 వేల పారితోషకం ఇవ్వాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ప్రవీణ్ మేడ్చల్ జిల్లా ఆశా వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రేవతి, పిహెచ్సి కుషాయిగూడ ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాలను ఆవిష్కరించిన నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ మేనేజ్మెంట్ యాక్టింగ్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్

## నార్మ్ ఏ ఐడియా సలహాదారులు డాక్టర్ రవి శంకర్ రచించిన మూడు పుస్తకాలను ఆవిష్కరిస్తున్నఆ సంస్థ యాక్టింగ్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్

బుద్వేల్, డిసెంబరు 16 (ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ (నార్మ్) ఎ ఐడియా సలహాదారులు, ప్రముఖ స్టార్టప్ ల మెంటర్ డాక్టర్ రవి శంకర్ రచించిన మూడు అత్యాధునిక అగ్రి టెక్ పుస్తకాలను మంగళవారం నార్మ్ యాక్టింగ్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్ ఆవిష్కరించారు. వాటిలో అగ్రి డేటా అనలిటిక్స్ మె దటిది. ఈ పుస్తకం పర్యావరణాన్ని పరిశీలించి కొలిచే సెన్సార్లతో ప్రారంభించి పంట నిర్వాహన, సుస్థిరత, లాభదాయకతను రూపొందించే స్మార్ట్ నిర్ణయాల వరకు విస్తరించి వ్యవసాయ డేటా అనలిటిక్స్ యొక్క పూర్తి నిరంతరాయంగా పాఠకులకు మార్గనిర్దేశం చేయడానికి రూపొందించబడింది. వ్యవసాయంలో రిమోట్ సెన్సింగ్, జీఐఎస్ అప్లికేషన్స్ గురించి రెండవ పుస్తకంలో ప్రచురించబడింది. మూడవ పుస్తకం డ్రోన్ టెక్నాలజీ, క్రాప్ మానిటరింగ్ లో కృతిమ మీదా గురించి వ్రాయబడింది. ఈ మూడు పుస్తకాలు 18 దేశాలలో ఆన్లైన్ లో అమేజాన్ లో అందుబాటులో ఉన్నాయి.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. “RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608